




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి - 04 సంచిక - 331 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 19 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

### ప్రైవేట్ రంగం భాగస్వామ్యంతో

## అభివృద్ధి ఎక్కువ జరుగుతుంది



**అక్షర విజేత, అమరావతి,**

ఓడరేవులు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్ పార్కులు, అంతర్గత జల మార్గాలు, రైల్వేలు, ఫ్రైట్ కారిడార్లు, ఎక్స్‌ప్రెసవేలు మొదలైన రంగాల్లో ప్రైవేట్ రంగం భాగస్వామ్యంతో త్వరగా ఫలితాలు సాధించవచ్చునని చంద్రబాబు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా ఇంధన రంగంలో అద్భుతాలు సృష్టించ ˇవచ్చున్నారు. తద్వారా చమురు దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరముండదని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులకు అందించాలన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 'డెమోగ్రఫిక్ మేనేజ్‌మెంట్'ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. డేటా అనలిటిక్స్, ఏఐ, రోబోటిక్స్ వాడకంతో రోగ నిర్ధారణ, ఆరోగ్య సేవల ఖర్చును భారీగా తగ్గించవచ్చున్నారు. ప్రజలు మరోసారి మోదీ నాయకత్వంపై విశ్వాసం ఉంచారనేందుకు హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. మహారాష్ట్ర, జార?ండ్‌లలోనూ ఎన్డీయే కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటి దాకా మోదీ కీ ఓటమే లేదని అన్నారు.

# ఎపిలో మాఫియా రాజ్యం నడుస్తోంది

- దాచుకో..దోచుకో..తినుకో అన్నదే రూల్
- ప్రశ్నించే గొంతుకలను బెదిరిస్తున్నారు
- ఇసుక, మద్యం మాఫియాలు తయరయ్యాయి
- ఉచిత ఇసుక పేరుతో డబుల్ రేట్లు వసూళ్లు
- చంద్రబాబు సర్కార్‌లో కప్పం కట్టనిదే ఏ పనీ జరగదు
- రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని జగన్ వ్యాఖ్యలు



**అక్షర విజేత, అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. నూతనంగా ఏపీలో మద్యం, ఇసుక విధానాలు తీసుకుని వచ్చారని, వాటిలో అంతా అవినీతేనని జగన్ ఆరోపించారు. దోచుకో, పంచుకో, తినుకో అనేదే సీఎం చంద్రబాబు పాలనని మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ మీడియా సమావేశం నిర్వహించి ఏపీలోని కూటమి ప్రభుత్వం, చంద్రబాబు పాలనపై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు సర్కార్‌లో కప్పం కట్టనిదే ఏ పనీ జరగదని జగన్ అన్నారు. అబద్దాలకు రెక్కలు కట్టి ప్రజల ఆశలతో ఆయన చెలగాటం ఆడారని జగన్ అన్నారు. ఎన్నికల వేళ సూపర్ సిక్స్ అని ఊదరకొట్టారని, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా సూపర్ సిక్సూ లేదు, సూపర్ సెవెనూ లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ విధానాలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే స్వరాలు వినపడకుండా చేయాలని సీఎం చూస్తున్నారని, ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు.

మద్యం, ఇసుక పాలసీల్లో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ప్రశ్నించిన వారిని భయపెడుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు అడ్డగోలు హామీలు ఇచ్చి, ఇప్పుడు రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉందంటున్నారని వెల్లడించారు. మార్పుల పేరుతో స్కాంలకు తెరలేపారని మండిపడ్డారు. మద్యం టెండర్లలో కుంభకోణానికి తెరతీశారని విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క డిస్టిలరీ కూడా లైసెన్స్ ఇవ్వలేదని అన్నారు. వైసీపీ హయాంలో నాసిరకం మద్యం విక్రయించారని ప్రచారం చేసిన టీడీపీ నాయకులు అదే డిస్టిలరీ నుంచి మద్యం తీసుకుంటూ నాణ్యమైన లిక్కర్ అంటూ ఊదరగొడుతుందని ఆరోపించారు. ఉచిత ఇసుక పేరుతో స్టాక్ యార్డులు దోచేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఇసుక పాలసీ

2

### తిరుమలరుమల

# భక్తులకు శుభవార్త

## - జనవరి ఆర్జిత సేవాటిక్కెట్లు
## - నేడు విడుదల చేయనున్న టిటిడి



**తిరుపతి అక్షర విజేత,**

ప్రపంచవ్యాప్తంగా తిరుమల శ్రీవారికి కోట్లాది మంది భక్తులున్నారు. వారంతా ఏడాదిలో ఏదో ఒక రోజులో.. ఆయన్ని దర్శించుకునేందుకు తిరుమలకు తరలి వస్తారు. ఆ క్రమంలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) వివిధ చర్యలు చేపట్టింది. వారిని దృష్టిలో ఉంచుకుని శ్రీవారి సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకు ఉన్న పలు సేవా టికెట్లను టీటీడీ విక్రయిస్తుంది. ఆ క్రమంలో 2025 జనవరికి సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను అక్టోబర్‌లో టీటీడీ అందుబాటులోకి తీసుకురానుంది. అందులోభాగంగా తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించి జనవరి కోటాను శనివారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విడుదల చేయనుంది. సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబరు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకో వచ్చని టీటీడీ ప్రకటించింది. అయితే ఈ టికెట్లు పొందిన భక్తులు అక్టోబర్ 21వ తేదీ నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఇక వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని వివరించింది. కళ్యాణోత్సవం,

2

### జగన్ మాటలను ప్రజలు

## నమ్మే పరిస్థితి లేదు..

### - హోంమంత్రి అనిత విమర్శలు



**అక్షర విజేత, అమరావతి,**

ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విమర్శలు గుప్పిపంచారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలని జగన్ కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. జగన్ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆమె అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్, నిమ్మల రామానాయుడుతో కలిసి హెూంమంత్రి అనిత

2

### జగన్ మాటలను ప్రజలు

# నమ్మే పరిస్థితి లేదు..

మాట్లాడారు. జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని తెలిపారు.క్రమశిక్షణకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని.. ఎవరు తప్పు చేసినా సహించరని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు. రైతు సంఘాలు, నీటి సంఘాలను వైసీపీ నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రైతు ప్రాతినిధ్యంతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు..

# 22, 23 తేదీలలో అమరావతి డ్రోన్ సమ్మిట్

### అధికారులతో సమీక్షించిన సిఎస్ నీరబ్ కుమార్



**అమరావతి,అక్షర విజేత,**
డ్రోన్ సమ్మిట్‌పై వివిధ శాఖల సెక్రెటరీలు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లతో ఏపీ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 22, 23 తేదీలలో అమరావతి డ్రోన్ సమ్మిట్ జరగనుంది. డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ కావడంతో ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో 5500కు పైగా డ్రోన్లను వినియోగించనున్నారు. డ్రోన్ సమ్మిట్ ఏర్పాట్లను స్పెషల్ చీఫ్ సెక్రటరీ సురేష్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. 14 రకాల థీమ్స్‌తో డ్రోన్ సమ్మిట్‌ను అమరావతిలో నిర్వహించనున్నారు.

# మహిళలకు ఉచిత బస్సు హామీ ఏమయ్యింది

### - పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన షర్మిల



**విజయవడఅక్షర విజేత,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం ఏపీఎస్ ఆర్టీసీకి చెందిన పల్లె వెలుగు బస్సులో ప్రయాణించారు. బస్సులో ఆమె విజయవాడ బస్ స్టాండ్ నుంచి తెనాలి వరకు ప్రయాణం చేశారు. తెలంగాణ, కర్ణాటకలో మాదిరిగానే ఏపీలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. బస్సులో సాటి ప్రయాణికులతో ఆమె ముచ్చటించారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయం అవసరమా.. లేదా..? అని మహిళలను ప్రశ్నించారు.పలువురు మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరూ ఉచిత బస్ సౌకర్యం కావాలనే చెప్పారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ నేతలు రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ హామీని ఎందుకు నెరవేర్చడం లేదని షర్మిల ప్రశ్నించారు. ఇచ్చిన హామీని మర్చిపోయారా..? అని నిలదీశారు. కాగా, ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులు కొందరు షర్మిలతో సెల్ఫీలు తీసుకున్నారు.

## తిరుమలరుమల

# భక్తులకు శుభవార్త

ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లను అక్టోబర్ 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తామని వివరించింది. వర్షాకాలం కావడంతో.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఇక తిరుమలలో సైతం భారీగా వర్షం పడుతుంది. దీంతో తిరుపతి చుట్టుపక్కన ఆవరించిన ఏడుకొండలు సైతం పచ్చదనాన్ని పరుచుకుంది. ఓ వైపు వరుస సెలవులు రావడం.. వాతావరణం అహ్లాదకరంగా మారడంతో తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా క్యూ కడుతున్నారు.



# ఎపిలో మాఫియా రాజ్యం నడుస్తోంది

పారదర్శకంగా ఉండేదని పేర్కొన్నారు. ఈ టెండర్ నిర్వహించి ప్రభుత్వానికి ప్రతి యేట రూ. 750 కోట్లు ఆదాయం తీసుకురాగా, నేడు ఆదాయం లేకుండా చేశారని వివరించారు. టెండర్లకు కేవలం రెండు రోజులు గడువు ఇచ్చి సొంతవాళ్లకు దోచిపెట్టారని ఆరోపించారు. ఏపీలో దోచుకో, పంచుకో, తినుకో పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజల ఆశలతో చెలగాటం ఆడారని, అబద్దాలకు రెక్కలు తొడిగారని విమర్శించారు. రూ. 10 వేలు జీతం అంటూ వాలంటీర్లను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 5 నెలలుగా సూపర్ సిక్స్ జాడే లేదని వెల్లడించారు. కనీసం బ్జడెట్ కూడా పెట్టలేని అసమర్థ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. ఓటు అన్ అకౌంట్‌తో ఇంత కాలం నడిచే ప్రభుత్వం ప్రపంచంలో ఎక్కడ లేదంటూ ఎద్దేవా చేశారు. ఇసుక, మద్యం,పేకాట క్లబ్బులు ఏ నియోజకవర్గంలో చూసినా విచ్చలవిడిగా కనిపిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యేకు, సీఎంకు ఇంత అంటూ కప్పం కట్టకుండా ఏ పని చేయలేని పరిస్థితి నెలకొందని విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో అబద్దాలకు రెక్కలు కడతారని... ప్రజల ఆశలతో చెలగాటం ఆడతారని మండిపడ్డారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో క్లిష్ట పరిస్థితిలో ఉంది... చేయాలని ఉన్నా... చేయలేకపోతున్న అని అంటారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారి స్వరం వినపడకుండా చేస్తారు. మార్పు పేరుతో స్కాంలకు తెరలేపుతారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకకు సంబంధించి దారుణమైన స్కెచ్‌లు గీశారన్నారు. 141 నియోజకవర్గాలలో లారీ ఇసుక రూ.20వేలు ఉందన్నారు. ముప్పై నియోజకవర్గాల్లో ముప్పైవేల పైనే ఉందన్నారు. గత ప్రభుత్వం కన్నా రెండు, మూడు రెట్లు ఇసుక రేట్లు పెరిగాయన్నారు. అధికారంలోకి రాగానే లెఫ్ట్ రైట్ దోచేశారని ఆరోపించారు. దసరా పండుగలో అందరూ నిమగ్నమై ఉంటే... రెండు రోజుల్లో 108 రీచ్‌లకు టెండర్ పిలిచారన్నారు. 'ఎవరైనా ఎప్పుడైనా ఇలా చేయడం చూశారా.. ఒక మాఫీయా తయారు అవ్వడం... ప్రభుత్వం దగ్గర ఉండి తమ వారి చేత దోపిడీ చేయించడం. ఆ తరువాత నీకు ఇంత... నాకు ఇంత అని పంచుకోవడం. 2014 నుంచి 2019 వరకు ఇదే పద్ధతి అమలు చేశారు. బీజేపీతో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి నిస్సిగ్గుగా దోపిడీ చేస్తున్నారు. వైసీపీ హయంలో కేంద్ర ప్రభుత్వ ప్లాట్ ఫాం మీద ఈ టెండర్లు పిలిచాం. పేరుకు మాత్రమే ఉచిత ఇసుక...ఎవరికి ఉచిత ఇసుక ఇస్తున్నారు. గతంలో వున్న రేటు కన్నా రెండు, మూడు రెట్లు ఎక్కువ రేటుకు ఇసుక అమ్ముతున్నారు' అంటూ జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# నవంబర్ 28 నుంచి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి : అక్షర విజేత,**
పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు నవంబరు 28 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి అమ్మవారి ఆలయం, పుష్కరిణి, మాడవీధులు తదితర ప్రాంతాలను పరిశీలించారు.జేఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అమ్మవారి మూలమూర్తి దర్శనంతో పాటు వాహన సేవలు వీక్షించేలాఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన పంచమి తీర్థం నాడు విశేషంగా వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం పూడి రోడ్డు, రేణిగుంట, మార్కెట్ యార్డ్ ప్రాంతాల్లో స్థలాలను సిద్ధం చేయాలన్నారు.భక్తులు సేదతీరేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, హైస్కూలు, గోశాల(పూడి రోడ్డు) వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. తమిళనాడుభక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున తమిళంలో సైన్ బోర్డులు సిద్ధం చేయాలన్నారు.టీటీడీ సీవీఎస్వో శ్రీధర్ మాట్లాడుతూ అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భద్రతాపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. క్యూలైన్లు, పుష్కరిణి వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. తిరుమల నుంచి పసుపు ఊరేగింపు మార్గాలను ముందే పరిశీలించి ఆ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# అనంతపురం జిల్లా ఏఐఎస్ఎఫ్ కోశాధికారిగా ఆంజనేయులు ఎన్నిక...

## కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ...

అక్షరవిజేత రాయదుర్గం

రాయదుర్గం టౌన్:- పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంజనేయులు చదువుకుంటూ అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ సంఘం విద్యార్థి సమస్యలు పట్ల ఉద్యమాలు ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ సందర్భంలో ఆకర్షితునుడై విద్యార్థి సంఘంలో చేసేటప్పుడు కార్యకర్త నుంచి తాలూకా అధ్యక్షుడుగా కార్యదర్శిగా జిల్లా సహాయక కార్యదర్శిగా శుక్రవారం అనంతపురంలో ఏఐఎస్ ఎఫ్ కార్యాలయంలో నన్నుల గుర్తించి కోశాధికారిగా ఎన్నికవ్వడం చాలా సంతోషం అన్నారు. ఉద్యమాలు ఉధృతం చేసాము అని హెచ్చరించారు పోరాటాలను అనంతపురం జిల్లా సిపిఐ పార్టీ మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ గుర్తించి ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉన్నారు. ఎన్నికకు సహకరించిన అనంతపురం జిల్లా సిపిఐ ఏఐఎస్ఎఫ్ నాయకులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేశారు. నాకు ఇచ్చిన కోశాధికారి పదవిని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థుల సమస్యలను తీర్చడం కోసం ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను. తీరుస్తానని తెలిపారు. నిరంతరం ఉద్యమాలను రూపొందిస్తూ పోరాటం నిర్వహిస్తామని అదేవిధంగా ఏ సమస్య వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలకు ఇచ్చిన హామీలను నిర్వహిస్తానని తెలియజేశారు. విద్యార్థులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వెంటనే తీరుస్తానని ఆమి ఇచ్చారు. ఎన్నో కార్యక్రమాలు ఎన్నో ఉద్యమాలు చేస్తూ. నన్ను గుర్తించి


కోశాధికారిగా ఎన్నుకోవడం నాకు చాలా సంతోషం అన్నారు.

## కాలువలో వర్షం నీళ్లు వచ్చినప్పుడు... తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

## వ్యాధులు రాకుండా దూరంగా ఉండాలి... కెంచె లక్ష్మీనారాయణ...

అక్షరవిజేత రాయదుర్గం

వర్షం కురిసినప్పుడు నిలువ వల్ల వచ్చే అంటూ వ్యాధులను తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంటూ వ్యాధులు అరికట్టవచ్చని ఆరోగ్య విద్యనిపుణులు కెంచె లక్ష్మీనారాయణ పేర్కొన్నారు శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో స్వచ్ఛ రాయదుర్గం స్వస్తరాయదుర్గం కార్యక్రమంలో భాగంగా గ్రూపు సమావేశం నిర్వహించి ఆరోగ్య విద్య అందించారు మూడు రోజులపాటు అధిక వర్షాలు కురవడంతో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు పెరిగి దోమల ఉత్పత్తి జరుగుతుందని హెచ్చరించారు. ఇంటి కాంపౌండ్ లోనే మిద్దెపై పాత గిన్నెలు చంబులు, కొబ్బరి చిప్పలు టైర్లు ఫ్లవర్ వాజ్ లలో వర్షపు నీరు. ద్వారా డెంగ్యూ వ్యాధి కారక దోమల నివారణకు చర్యలు






తీసుకోవాలని కోరారు. ఎడిస్ ఈజిప్ట్ గుడ్లను పెట్టే అవకాశంగా ఉందని అన్నారు. వర్షపు నీరు చేరిన చిన్న చిన్న పాత్రలు చిప్ప లోని నీటిని తొలగించి వేయాలన్నారు ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా మట్టి వేయాలన్నారు మున్సిపాలిటీ నీరు పైపుల్లో లీకేజీల వల్ల కలుషితమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందిస్తానని శాంతిభద్రతలు విధి నిర్వహణలో తనతో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నీటిని 20 నిమిషములు మరగకాచి ఓడపోసి చల్లార్చి తాగాలని చెప్పారు పిల్లలు బహిరంగ మలవిసర్జన చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా మరుగుదొడ్లలో చేయించాలన్నారు బురద మురికి నీటిలో నడిచిన సందర్భంలో ప్రతిసారి కాళ్లు శుభ్రంగా కడుక్కొని ఇంటిలోకి వెళ్లాలని కోరారు. ఆహార పదార్థాలను వండిన వెంటనే తిని మూతలు వేసుకోవాలని కోరారు ఈగలు దోమలు లేకుండా జాగ్రత్త తీసుకోవడం ద్వారా అతిసారం టైఫాయిడ్ కామెర్లు డెంగ్యూ మలేరియా నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ సెక్రెటరీ రవికుమార్ ఆరోగ్య పర్యవేక్షకురాలు శాంతకుమారి లక్ష్మి హెల్త్ సెక్రెటరీలు ఆశా వర్కర్లు కార్యకర్తలు పాల్గొన్నారు


# ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణి లక్ష్యం

## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

### పార్టీ నేతలతో కలసి జనసేన కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన పెంటేలబాలాజి

అక్షర విజేత చిలకలూరిపేట

బాధితులకు బాసటగా, వారి సమస్యలు తీర్చే వేదికగా జనవాణి కార్యక్రమం కొనసాగుతోందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శుక్రవారం జనసేన కేంద్రపార్టీ కార్యాలయంలోజనసేన పార్టీ కార్యదర్శి, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్.పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావుతో కలసి బాలాజి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణి లక్ష్యమని, ప్రజలకు, ప్రభుత్వానానికి మధ్య వారధిలా జనవాణి నిలుస్తుందన్నారు. గతంలో జనసేన పార్టీ తరపున జనవాణి కార్యక్రమం నిర్వహించిన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారానికి అడుగులు వేశారని, బాధితులకు భరోసా కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ నాయకులను భాగస్వాముల్ని చేశారని వెల్లడించారుబాధితులకు స్వాంతనజగన్ ప్రభుత్వం కష్టాల్లో ఉన్నవారి సమస్యలు తీర్చకపోగా.. వారిపై కేసులు పెట్టి వేధించిందని బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు.. న్యాయం చేయాలని బాధితులు కోర్టులుకు వెళ్తే కేసు ఉపసంహరించుకోవాలని బెదిరించారని మండిపడ్డారు.గతంలో ప్రభుత్వాలు ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కార్యక్రమాలు



చేపట్టేవని, ముఖ్యమంత్రులు ప్రజల బాధలు విని అర్జీలు తీసుకొనేవారని వివరించారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో అర్జీలు ఇచ్చే అవకాశం సామాన్యుడికి లేకుండా పోయిందన్నారు.ప్రజలకి అత్యంత చెరువుగా జనసేన పార్టీ జనవాణి కార్యక్రమం కొనసాగుతోందని, బాధితులకు ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు బాగుపడాలంటే రాజకీయ జవాబుదారీతనం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ ఆశిస్తుంటారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతున్న జనవాణి కార్యక్రమం ప్రతి భాదిత వ్యక్తి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన...- రూరల్ సీఐ వెంకటరమణ...

అక్షరవిజేత రాయదుర్గం

బొమ్మనహాళ్ మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో సస్పెక్ట్ కలిగి ఉన్న షీట్ హెూల్డర్స్ కు రాయదుర్గం రూరల్ వెంకట రమణ, ఎస్ఐ నబి రసూల్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట విరుద్ధ పనులు చేయకూడదని. మంచి ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించిన నరసింహ గ్రానైట్స్ అధినేత జూపల్లి .సింగయ్య ...

అక్షర విజేత వే మవరం

ఈనెల 19, 20, 21 తేదీన అనంతపురంలో జరిగేటువంటి 43వ సీనియర్ బాల బాలికల రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు బాపట్ల జిల్లా షూటింగ్ బాల్ జట్టు పాల్గొంటున్నంగా నరసింహ గ్రానైట్స్ వేమవరం అధినేత అయినటువంటి జూపల్లి. సింగయ్య క్రీడాకారులకు క్రీడా దుస్తులు సహాయం చేసి తన మంచితనాన్ని చాటుకున్నాడు. క్రీడలు ఆడటం వలన శారీరిక మానసిక ఉల్లాసానికి ఎంతో మంచిదని క్రీడాకారులకు తమ వంతు సాయం ఎప్పుడు ఉంటుంది అని తెలియజేశారు..

## "రాష్ట్ర స్థాయి "ఫెన్సింగ్" పోటీలకు నాగ ప్రియూష, జన్ని ప్రజక్త ఎంపిక"

అక్షర విజేత గన్నవరం :



రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -14,17 ఫెన్సింగ్ పోటీలకు కృష్ణా జిల్లా, గన్నవరం వి యస్.యస్.టి జాన్స్ హై స్కూల్ ఇద్దరు విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ శుక్రవారం నాడు పత్రికలకు తెలిపారు. విజయవాడ లో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన పదవ తరగతి చదువుతున్న డి. నాగ ప్రియూష,(అండర్ -17)8వ తరగతి విద్యార్థిని వి. జన్ని ప్రజక్త (అండర్ -14) విభాగంలో అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో సెలక్షన్ కమిటీ ప్రియూష, జన్ని లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు సంతోష్ కుమార్ తెలిపారు. ఈనెల 20 నుండి 22వరకు అండర్ -17,23 నుండి 25 వరకు అండర్ -14 నంద్యాలలోజరిగే పోటీలకు వారు కృష్ణా జిల్లా నుండి ప్రాతినిద్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ ప్రియూష, జన్ని లను అభినందించారు.

## "ఉత్సాహంగా ప్రారంభమయిన "చెస్" ఎంపికలు"




అక్షర విజేత గన్నవరం:

విజయవాడ రూరల్ మండలం నున్న హైస్కూల్ లో శుక్రవారం ఉత్సాహంగా యస్. జి. యఫ్.అండర్ -14,17 బాల, బాలికల ఉమ్మడి కృష్ణా జిల్లా "చెస్" ఎంపిక పోటీలు ప్రారంభనాయి. యన్.టి.ఆర్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి యం.శ్రీనివాసరావు పోటీలను ప్రారంభించారు. వ్యాయామ విద్య సహాయకులు శ్రీనివాసరావు, సుధాకర్, ధనియాల నాగరాజు, ఫ్లూట్ రాజు,గీత తదితరులు హాజరైనారు.

## అన్న సమారాధనలో పాల్గొన్న రామసేన అధ్యక్షులు

## కంబాల శ్రీనివాసరావు

అక్షర విజేత, గోకవరం.

దేవీ నవరాత్రి మహెూత్సవాలు పురస్కరించుకొని స్థానిక వీరభద్రుని గద్దెలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.గద్దెలోని కనకదుర్గమ్మ వారి అన్న సమారాధనకు రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు లక్ష 70 వేల రూపాయలు భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మండలంలో అన్నిచోట్ల నవరాత్రి ఉత్సవాలు ఎంత వైభవంగా జరిగాయని అన్నారు. ప్రతి ఒక్కరిలో భక్తి, భావాలు పెరిగాయన్నారు. తమ సేవా కార్యక్రమాల ద్వారా నిరంతరం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, అమ్మవారి సేవకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించండి

**అక్షర విజేత పల్నాడు జిల్లా**
పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని కలెక్టర్ పి.అరుణ్ బాబుకు ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు భవన్ జర్నలిస్టుల అక్రిడేషన్,తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకి రాయితీ ఫీజు రాయితీ పై కలెక్టర్ సానుకూలంగా స్పందించడం సంతోషమని అన్నారు.అదేవిధంగా పల్నాడు జిల్లాలో జర్నలిస్టుల పలు సమస్యల పరిష్కారానికి ఏపీయూడబ్ల్యూజే ముందుంటుందని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు క్షేత్రస్థాయిలో సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షకార్యదర్శులు భవన్, నాగరాజు గౌరవాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి వెంకటప్పయ్య , సైదా, బుచ్చిబాబు, కోటేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.





# పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 4 గ్రామపంచాయతీలలో సిమెంటు రోడ్డులకు శంకుస్థాపన....

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం లో పల్లె పండుగ వార్షికోత్సవ సందర్భంగా ఉపాధి హామి నిధులతో బిళ్ళ నందూరు , ఇందుగపల్లి,బోద్దవరం,కే.ఈ.చిన్నిపాలెం, గ్రామపంచాయతీలలో 50లక్షలు రూపాయలు అంచనా విలువతో సిమెంట్ రోడ్డుల నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రెసిడెంట్ గాడి రాజబాబు, అంకంరెడ్డి రమేష్ ,బైలపూడి శ్రీరామమూర్తి ,రాము, వేగి గోపి, కొండబాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి వెంకటనారాయణ, ఏపీవో రాజగోపాల్, , గ్రామ పంచాయతీల సెక్రెటరీలు,ఆ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదే.... గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం...

## గొల్లవాని తిప్పా, గూట్లపాడు గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం:**
గ్రామాల్లో మౌలిక సదుపాయా ల కల్పనే లక్ష్యంగా పల్లె పండ గకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరం మండలం గొల్లవాని తిప్పా, గూట్లపాడు గ్రామంలో నిర్వహించిన 'పల్లె పండగ" కార్యక్రమంలో భాగంగా సుమారు రూ 98 లక్షలతో 4 సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. గొల్లవానితిప్ప



గ్రామం లోని గొంది నుంచి ఎల్ విఎన్ పురం బ్రిడ్జి వరకు రూ 40 లక్షలతో 435 మీటర్ల సీసీ రోడ్డు, మీ సేవ సెంటర్ నుంచి లెస్ పార్క్ వరకు రూ 20 లక్షలతో 217 మీటర్ల సీసీ రోడ్డు, గుట్లపాడు గ్రామంలో జే నాగేశ్వరరావు ఇంటి నుంచి రామాయణం బోస్ ఇంటి వరకు రూ 10 లక్షలతో 110 మీటర్ల సీసీ రోడ్డు, ముత్యాల మ్మ గుడి దగ్గర నుంచి జెపి హైస్కూల్ వరకు రూ 28 లక్షలతో 319 మిటర్ల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటికి సత్వర పరిష్కా రం చూపేలా కార్యక్రమం ఉంటుందని, గ్రామాలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భీమవరం మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తనదని, గ్రామాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని, కూటమి



ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ ప్రారంభమవు తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ప్రారంభించిన పనులు సంక్రాంతిలోపు పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్, కౌరు పృద్వి శంకర్, బొడ్డు మోహన్, చీడే కృష్ణ ,కోయలగడ్డ గణపతి, గుద్దటీ త్రిమూర్తులు, పోకల కిషోర్, ఎంపిటిసి తాతపూడి రాంబాబు, కోళ్ల అబ్బులు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కొప్పర్తి పల్లారావు, కొప్పర్తి నారాయణ రావు,గండి భూషణం,పంచాయతీ డిఈ, వీ ఆర్వీ తదితరులు పాల్గొ న్నారు.



## కోటనందూరులో బిస్మిల్లా కూరగాయల షాపు ప్రారంభం...,. మండల టిడిపీ ప్రెసిడెంట్ రాజుబాబు.





**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోట నందూరు మండలం కోటనందూరు లో మసీదు వద్ద షేక్ మీరాబాయి బిస్మిల్లా కూరగాయల షాప్ ను మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకట కృష్ణారావు లతో కలిసి మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోడపాటి సత్యనారాయణ, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షేక్ మీరాబాయి మాట్లాడుతూ షాపు ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇక్కడ తాజా కూరగాయలు, సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు అందుబాటులో ఉంటాయని, అలాగే మీ వివాహాది శుభకార్యములకు కూరగాయలు మీ ఆర్డర్ పై డోర్ డెలివరీ చేయబడుతుందని, హెూల్ సేల్ రేట్లకే రిటైల్ గా ధరలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. వచ్చిన అతిధులందరూ శు భాకాంక్షలు తెలియజేశారు.

## అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్దే లక్ష్యం....

### కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్ధశ .. ఎమ్మెల్యే అంజిబాబు..

**వీరవాసరం మండలం మెంటేపూడి, బాలేపల్లి, దుసనపూడి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు....**



**అక్షరవిజేత,భీమవరం:**
అన్ని రంగాల్లో గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం మెంటేపూడి, బాలేపల్లి, దుసనపూడి గ్రామంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమాలలో ఎమ్మెల్యే అంజిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ సిక్స్ ప్యాక్ పథకాలను దశల వారీగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. వైసీపీ పాలన తర్వాత కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్ధశ వచ్చిందని, పెద్ద ఎత్తున కోట్లాది నిధులతో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభి వృద్ధి శాఖా మంత్రి పవన్ కల్యాణ్ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించారని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఆలోచనతోనే కూటమి ప్రభు త్వం పల్లె పండుగ వారోత్సవాలు నిర్వ హిస్తుందని, ఈనెల 20వ తేదీ వరకు వారంరోజుల పాటు పల్లె పండుగ వారోత్సవాలు జరుగుతాయని అన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అంజిబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో వీరవాసరం ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, జెడ్పీటీసీ గుండా జయప్రకాష్, బాలేపల్లి ఎంపీటీసీ కందుకూరి విజయలక్ష్మి, దుసనపూడి ఎంపీటీసీ చిలకపాటి ప్రకాశం, మెంటేపూడి గ్రామ సర్పంచ్ కొల్లా సుధ, బాలేపల్లి గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీనివాసరావు, దూసనపూడి గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగసాయి, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, బిజెపి నాయకులు కురెళ్లా నరసింహారావు, టీడీపి, బిజెపి, జనసేన మండల అధ్యక్షులు కొల్లపర్ల శ్రీను, కోడే నరసింహం, జవ్వాది బాలాజీ, జనసేన రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి వబిలిశెట్టి రామకృష్ణ, ఇందిరా, వీరవల్లి చంద్రశేఖర్, వీరవల్లి శ్రీనివాస్, కొల్లేపల్లి శ్రీనివాస్, కొణితివాడ చినబాబు, కనకయ్య, గండి భూషణం, గిరీష్, మణికంఠ, జనసేన, టీడీపి, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.



# జిల్లాలోని పట్టణాల్లో సాంకేతికతను ఉపయోగించి మెరుగైన సేవలు అందించేందుకు గల అవకాశాలను అందిపుచ్చుకొని అమలు చేయాలి....

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ కమిషనర్లకు సూచనలు...



**అక్షరవిజేత,భీమవరం:**
శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మున్సిపల్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణాల్లో మేలైన సర్వీస్ లను అందించేందుకు సాంకేతికను ఎలా వినియోగించుకోవచ్చునో ఆలోచింపచేయలన్నారు. దీని కొరకు ఇతర రాష్ట్రాల్లోని మున్సిపాలిటీల్లో సాంకేతికతను అమలు చేస్తున్న తీరును తెలుసుకొని వాటిలో ఉత్తమంగా ఉన్న వాటిని మన జిల్లాలో అమలు చేయాలని సూచించారు. పట్టణాల్లో స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పొడి చెత్త, తడి చెత్త వేరు చేసి మాత్రమే చెత్తను సేకరించాలని ఆదేశించారు. పట్టణాల్లో డంపింగ్ అనేది ప్రధాన సమస్యగా మారిందని దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పార్కులలో వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిల్లలు, యువత, పెద్దవారు పార్కులను వినియోగించుకునేలా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. భీమవరం పట్టణంలో గుర్తించిన 11 పార్కులను వాటికి ఉన్న స్థలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అభివృద్ధి చేయాలన్నారు. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్స్ స్పోర్ట్స్ వంటి వాటిని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. 21వ వార్డులో ఉన్న ఎడ్వర్డ్ ట్యాంక్ పార్క్ నందు బోటింగ్ ఏర్పాటుకు పరిశీలించాలన్నారు. వార్డు ఏమినిటి సెక్రటరీలు, వెల్ఫేర్ సెక్రెటరీ లు ప్రతి మంగళ, గురువారాల్లో పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఇంటి పన్ను, వాటర్ పన్ను తదితర పన్నులు వసూళ్లకు వినియోధాలకు ముందుగానే నోటీసును అందజేయడం, టెలిఫోన్ సందేశాలను పంపడం చేయాలని సూచించారు. పనులను సకాలంలో వసూలు చేసి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను షాపులకు అవసరమైన మరమ్మత్తులను చేయించి వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. మున్సిపల్ ఆస్తులు ఎక్కడ ఖాళీగా ఉండరాదని వాటిని ఆదాయం మార్గంలో పెట్టుకోవాలని సూచించారు. ప్రతి పట్టణంలో స్వచ్ఛతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని షాప్స్ ముందు చెత్తను వేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, అపరాద రుసుమును వేయాలని ఆదేశించారు. చికెన్, మటన్ షాప్స్, హెూటల్స్ వద్ద వేస్టును సేకరించి సరైన మార్గంలో డిస్పోజ్ చేయాలని సూచించారు. ఏదైనా ప్రాంతంలో అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వెల్ఫేర్ సెక్రటరీ సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని ఆదేశించారు. మెప్మా కొత్త గ్రూపులను ఏర్పాటు చేయడంతో పాటు, యానాది కుటుంబాలకు చెందిన మహిళలను కూడా గ్రూపుల్లో చేర్పించాలని సూచించారు. డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో వేల్పూర్ లో నిర్వహిస్తున్న మహిళా మార్టును తణుకు పట్టణానికి మార్పు చేయాలని ఆదేశించారు. పీఎం స్వనిధి రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేయాలి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు భీమవరం కె.రామచంద్ర రెడ్డి, తాడేపల్లిగూడెం ఎం.యేసుబాబు, తణుకు టి.రామ్ కుమార్, పాలకొల్లు బి.విజయ సరోహి, నరసాపురం ఎం.అంజయ్య, ఆకివీడు నగర పంచాయతీ జి.కృష్ణమోహన్, భీమవరం మున్సిపల్ డీఈ త్రినాధ రావు, టౌన్ ప్లానింగ్ అధికారి ఎం.శ్రీలక్ష్మి, డి.ఈలు, ఏఈలు, టిపి వోలు, ఏసిటీ లు, ఏవో లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, భూ యజమానులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి....

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి...




**అక్షరవిజేత,కాళ్ల:**
శుక్రవారం కాళ్ల మండలం జక్కరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రీ సర్వే గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు భూ యజమానులు నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో అక్టోబర్ 18 నుండి అక్టోబర్ 30 వరకు జరగనున్న రెవిన్యూ రీ సర్వే గ్రామసభలలో దరఖాస్తుచేసుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. రీసర్వేకు సంబంధించిన అన్ని రకాల దరఖాస్తులను స్వీకరిస్తామని సంబంధించిన గ్రామాలలో జరిగే సభలలో కానీ మండల తాహసిల్దార్ కార్యాలయంలో కానీ సంబంధిత భూ యజమానులు అభ్యంతరాలను దరఖాస్తులు ద్వారా సమర్పించాలని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సమస్యలు ఉన్న భూ యజమానులు సద్వినియోగం చేసుకుని పరిష్కరించు కోవాలని కోరారు. తాహసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ, సర్వే సిబ్బంది సమస్యలను అధ్యయనం చేస్తారని చెప్పారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ కార్యాలయాలయంనకు రావాల్సిన పని లేకుండా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిప్యూటీ సర్వేలు జి.మల్లికార్జున రావు, ఎస్.రాంబాబు, తాహసిల్దార్ జి.సుందర్ సింగ్, మండల సర్వే ఎం.ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వో, గ్రామ సర్వేలు, రైతులు, భూ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటకం అభివృ ద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించి కార్యచరణను సిద్ధం చేయాలి....

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంభందిత అధికారులకు ఆదేశాలు జారీ....

**అక్షరవిజేత,భీమవరం:**
శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టూరిజం అధికారులతో జిల్లా టూరిజం అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు బోటింగ్, వాటర్ ఫాల్స్, జిప్ రైడర్, రోబోటిక్ పౌంటైన్స్, తదితరాలు ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పర్యాటకం అభివృద్ధికి తీరప్రాంతంలో చెప్పాల్సిన ప్రాజెక్టులను గుర్తించాలన్నారు. అలాగే వచ్చే నెల కార్తీక మాసం సందర్భంగా. సముద్ర స్నానాలకు వచ్చే మహిళకు దుస్తులు మారుచుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, సెట్వెల్ సీఈఓ కె.ఎస్.ప్రభాకర్ రావు, జిల్లా టూరిజం అధికారి పట్టాభి పాల్గొన్నారు.



# భారీగా అక్రమ మద్యం పట్టివేత

**అక్షర విజేత కర్నూలు ప్రతినిధి,**
డోన్ పట్టణ పోలీసులు శుక్రవారం భారీ స్థాయిలో అక్రమ మద్యాన్ని పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ శ్రీనివాసులు తెలియజేశారు. పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్ లు వారి సిబ్బందితో వైయస్సార్ నగర్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా కర్నూల్ వైపు నుంచి వస్తున్న బులేరో వాహనాన్ని సాధారణంగా తనిఖీ చేయగా అందులో టమోటా బాక్స్ల మధ్యలో 4 లక్షల విలువ చేసే కర్ణాటక కు చెందిన ఒరిజినల్ చాయిస్ 90 ఎం.ఎల్ టెట్రా ప్యాకెట్ (7680) బాక్సుల అక్రమ మద్యాన్ని గుర్తించి మద్యం బాక్సులను, వాహనాన్ని సీజ్ చేసి మద్యాన్ని తరలిస్తున్న ఈడిగ సురేంద్ర గౌడ్, ఈడిగ హరి ప్రకాష్ గౌడ్, ఈడియ మణికంఠ గౌడ్, షేక్ దస్తగిరి అనే నిందితులను అరెస్టు చేసి, మద్యాన్ని ఎక్కడినుండి తీసుకొస్తున్నారు ఏవరకు ఇస్తారు అనే విషయాలపై విచారణ చేస్తున్నామని ఇక ముందు ఎవరైనా ఇలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# అన్న సమారాధనను ప్రారంభించిన ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి..





**అక్షరవిజేత,భీమవరం :**
అన్నిధనాల కెల్లా అన్నదానం గొప్పదని, దైవ కార్యక్రమంలో అన్నదానం చేయడం భగవం తుడు మెచ్చే కార్యక్రమమని ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మెంటే వారి తోటలోని బాలాత్రిపుర సుందరి దేవి అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ముగింపులో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రభుత్వ మాజీ విప్ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి పూజలు చేసి ప్రభుత్వ మాజీ విప్ చేతుల మీదుగా మహా నివేదన నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గ్రంధి రవితేజ, తోట బోగయ్య, నందమూరి ఆంజనేయులు, మద్దాల సత్యనారాయణ, సాయిబాబా, లీలా, తాతారావు, సమతం తాతాజీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీం స్పిరిట్ తోనే మంచి ఫలితాలు సాధించవచ్చు....



**అక్షరవిజేత,భీమవరం :**
విద్యార్థులు టీం స్పిరిట్ తోనే పరస్పర అభిప్రాయాలు పంచు కుని మంచి ఫలితాలు సాధిం చగలరని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు పేర్కొన్నారు. కళా శాల కోడింగ్ క్లబ్ ఆధ్వర్యం లో 24 గంటల పాటు నిర్విరా మంగా జరిగే హేకోవర్ ఫ్లో 2కె24 పేరిట జరిగే హ్యాక్తాన్ పోటీని శుక్రవారం ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమానికి కన్వీనర్ కే డేవిడ్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఇటువంటి సందర్భాల్లో విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరు పరస్పరం చర్చించుకుంటే ఎన్నో మంచి సమస్యలకు పరిష్కారం చూపగలరని పేర్కొన్నారు. కన్వీనర్ డేవిడ్ రోజు మాట్లాడుతూ 209 మంది విద్యార్థులు 60 బృందాలుగా ఏర్పడి ఈ పోటీలో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ప్రధానంగా వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలు ప్రామాణికంగా తీసుకొని ఈ పోటీలలో వాటికి ఉపయోగపడే విధంగా పరిష్కారం చూపాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ వి చంద్రశేఖర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డీన్ డాక్టర్ కేఆర్ సత్యనారాయణ, ఇంజనీరింగ్ కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ పి భవాని, ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి రవికిరణ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మేకలకు,గొర్రెలు నట్టల నివారణ వ్యాక్సిన్ వేసుకోవాలి



రామసముద్రం, అక్టోబర్ 18, అక్షర విజేత.
నట్టల నివారణ వ్యాక్సిన్ తో గొర్రెలు, మేకలు పుష్టిగా వుంటాయని పశువైద్య డాక్టర్ లారెన్స్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీ తిరుమలరెడ్డిపల్లెలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. గొర్రెలు మేకలకు టీకాలు వేశారు. ఈసందర్భంగా డాక్టర్ లారెన్స్ మాట్లాడుతూ గొర్రెలు మేకలు ఎదుగుదలకు, మేత బాగా మేయడం కొరకు వాక్సిన్ వేయాలన్నారు. గొర్రెలు, మేకలను శుభ్రంగా కడిగి మంచిప్రదేశాల్లో ఉంచాలని సూచనలు ఇచ్చారు. సిబ్బంది ఏహెచ్ఏ నాగభూషణం, రైతులు పాల్గొన్నారు.

# భీమవరంలో జరిగే సెలబ్రెటీ షోను అడ్డుకుంటాం...

## ప్రభాస్ ప్యాన్స్ పేరుతో అక్రమ వసూళ్లుకు పాల్పడితే సహించం.. జిల్లా అధ్యక్షుడు ఉండి వాసు...

అక్షరవిజేత,భీమవరం:

ఈనెల 23న ప్రబాస్ పుట్టిన రోజు సందర్భంగా ప్రభాస్ పేరిట భీమవరం కుముదవల్లి రోడ్డులో నిర్వహిస్తున్న సెలబ్రెటీ షాను అడ్డుకుంటామని ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉండి వాసు అన్నారు. శుక్రవారం భీమవ రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 23 ఏళ్లుగా ప్రభాస్ ప్యాన్స్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, కొత్తగా ఎక్కడ నుంచో వచ్చిన వ్యక్తులు పుట్టినరోజు వేడుకలంటూ భీమవరంలో పెద్ద మొత్తంలో వసూళ్లు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని. అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులమే ఇప్పటి వరకు సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అదరాభిమానాలు పొందమని, ప్రస్తుతం ఈవెంట్ పేరుతో వసూళ్లు చేస్తే ప్రభాస్ పేరును పాడు చేసినట్లు అవుతుందని అన్నారు. అందువల్లనే ఈవెంట్ నిర్వహించకుంటే పుట్టినరోజు నాడు కాకుండా వేరొకరోజు కు మార్చుకోవాలని నిర్వాహ కులకు తెలిపాలని, అలా కాకుండా 23నే ఈవెంట్ నిర్వహిస్తే తప్పకుండా



అడ్డుకుంటామని వాసు హెచ్చరించారు. కార్యక్రమంలో పిచ్చేటి ప్రసాద్, కే జగదీష్, మహ్మద్ ఉమర్, నాని, కేశవ, పీ తేజ, వెంకటేష్, బి. శేష, విజయ్, ఆర్ చంటి, ఎస్ రమేష్, వి సాయిరామ్, కే రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ఇరిగేషన్ పనులు...

అక్షరవిజేత,భీమవరం:

రైతులకు ముంపు గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూ రేలా వివిధ ఇరిగేషన్ పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. నరసాపురం మండలం దర్భరేవు డ్రైన్ కు సంబంధించి రూ. 23 లక్షలతో చేపట్టిన పూడికతీత పనులు, యలమంచిలి మండలం కాజా అవుట్ ఫాల్ స్లూయిజ్ కు సంబంధించి రూ 20 లక్షలతో చేపట్టిన షట్టర్ పనులు, రుస్తుంబాధ మీడియం డ్రైన్, నత్తలావ మైనర్ డ్రైన్ కు సంబంధించి రూ 7.70 లక్షలు, బియ్యపు తిప్ప గ్రామంలో నల్లిక్రిక్ బండ్ పనులు రూ 12 లక్షలతో చేపట్టిన పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధించిన శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పనులకు సంబంధించిన నిధులను గత సంవత్సరం నవంబర్ నెలలో పూర్వపు కలెక్టర్ ఎమర్జెన్సీ నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని ఇరిగేషన్ శాఖ అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ కు వివరించారు. నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం తాహసిల్దార్ టి రాజేశ్వరి, పాలకొల్లు తహసిల్దార్ వై దుర్గాకిషోర్, గోదావరి హెడ్



వర్క్ డివిజన్ కె కాశీ విశ్వేశ్వరరావు, డ్రైనేజీ సిహెచ్ సత్యనారాయణ, కన్జర్వెన్సీ ఏఈ సుబ్బారావు, జెఈ కె పావణ్య తదితరులు ఉన్నారు.

## విచ్చలవిడిగా అక్రమంగా రవాణా చేస్తున్నట్టు సమాచారం...

# పట్టపగలే ఇసుక అక్రమ రవాణా... మామూలు ముసుగులో సంబంధిత అధికారులు..

అక్షర విజేత రాయదుర్గం

రాయదుర్గం : గుమ్మఘట్ట మండలంలోని భూపసముద్రం గ్రామానికి శివారులోని పగిరి లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. రాత్రి , పగలు అనే తేడా లేకుండా ఇసుకను తరలించుకుపోతున్నారు. అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు దీంతో అక్రమ ఇసుక వ్యాపారం మూడు పూలు, ఆరు కాయాలుగా సాగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో రాత్రి పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుపుతున్నారని, ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. అక్రమ రవాణాకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఒక్కో ట్రాక్టర్ చొప్పున అధికారులకు భారీగా ముడుపులు అందజేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముసుగులో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు పగిరిలోనుండి అక్రమంగా ఇసుకను తొడిస్తూ కాసులు చేసుకుంటున్నారు. రోజుకు ఆ రోజు అధికారులకు భారీ ముడుపులు చేరుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేని మైనర్లు మితిమీరిన వేగంతో భూపసముద్రం నడి ఊళ్లో రహదారిపై విచక్షణారహితంగా మితిమీరిన వేగంతో రాత్రి, పగలు తేడా లేకుండా అడ్డగోలుగా అధికారులు అండదండలతో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయా గ్రామాల్లో ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పనులకు నది



నుండి అనుమతితో ఇసుకను రవాణా చేస్తే ముందు. ఏ వాహనానికి అనుమతి ఉంది. వాహనం ఇసుకను రవాణా చేస్తుంది.ఏ వాహనం నది నుండి ఇసుక రవాణా అవుతుందో ఆ వాహనం చేరాల్సిన చోటుకు చేరుతుందా లేదా అని గట్టి నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఇసుక మాఫియా పై గట్టి నిఘా ఉంచకపోతే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉందని, కనుక అధికారులు ఇప్పటికైనా మబ్బు నిద్రను వదిలేసి, అక్రమ ఇసుక మాఫియాపై గట్టి నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం.. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

అక్షర విజేత మంత్రాలయం,



కోసిగి మండల ఇంచార్జ్ పి మురళీమోహన్ రెడ్డి కలిసి సాతనూరు,అగసనూరు, కందుకూరు గ్రామాల పల్లెపండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరు.గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పెర్కొన్నారు.శుక్రవారం కోసిగి మండల పరిధిలోని సాతనూరు,అగసనూరు కందుకూరు గ్రామాల్లో ఇంచార్జీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు నేతృత్వంలో సర్పంచ్లు మంగమ్మ,వడ్డే ఉలిగయ్య, హనుమంతి అధ్యక్షతన జరిగిన పల్లె పండుగ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ పి మురళీ మోహన్ రెడ్డి కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కోసిగి మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి కోసం మొదటి విడతగా 2.50 కోట్ల రూపాయల నిధులతో గుర్తించిన 38ప్రాంతాల్లో సిసి రోడ్లు



చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో యంపిపి ఈరన్న,పీఆర్ డీఈ రంగస్వామి,ఎపిడి లోకేశ్వర, పీఆర్ ఏఈ మాలిక్,ఈఓపీఆర్డీ హరుణ్ రషీద్,ఏపిఓ చంద్రశేఖర్,ఏపియం సత్యమ్మ, మండల నాయకులు, యంపిటీసిలు,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురు బదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు

# ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

రామసముద్రం అక్టోబర్ 18 అక్షర విజేత.



రామసముద్రం మండలం ఇద్దరు ద్విచక్ర వాహనాలలో వెళుతుండగా ఎదురు బదులుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు డి కొనుక్కోవడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. మినికి పంచాయతీ మినికి బండపై రామసముద్రం గాజుల నగరం గంగరాజు సొంత పనులపై పుంగనూరు కి వెళుతుండగా కోలార్ జిల్లా ముదగుబ్బ నీకు చెందిన సుబ్రహ్మణ్యం పుంగనూరు నుండి వారి స్వగ్రామానికి వెళుతుండగా మినికి బండపై ఎదురు బదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీ కొనుక్కోవడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి గంగరాజుకు కాలు పాదం తీవ్రస్థాయిలో తగలడంతో ఇరువురిని 108 సహాయంతో పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నేడు వారోత్సవాల సందర్భంగా మండలంలో ఎమ్మెల్యే

# షాజహాన్ భాష సుడిగాలి పర్యటన

## ఎమ్మెల్యే చేతుల మీదగా సిసి రోడ్లకు భూమి పూజ

రామసముద్రం.అక్టోబర్ 18 అక్షర విజేత.

రామసముద్రం మండలం లో నేడు ఎమ్మెల్యే షాజహాన్ పర్యటిస్తున్నట్లు ఎంపీడీవో భాను ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష పర్యటన వివరాలు తొలుత సి. సి రోడ్ల నిర్మాణానికి పూజా కార్యక్రమాలు శనివారము ఉదయం 9.30 గంటలకు కురిజల దొడ్డిపల్లి

(2) 09.40 గంటలకు ఎలువానెల్లూరు రామాపురం హరిజనవాడ (3) 09.50 గంటలకు ఎలువానెల్లూరు పైగడ్డ

(4) 10.00 గంటలకు ఆర్ నడింపల్లి ఎగువబొంపల్లి

(5) 10.10 గంటలకు ఆర్ నడింపల్లి దిగువబొంపల్లి

(6) 10.20 గంటలకు ఆర్. నడింపల్లి శ్రీ రాములపల్లి

(7)10.30 గంటలకు పెద్ద కురప్పల్లి.(8) 10.40 గంటలకు... పెద్ద కురప్పల్లి మట్లవారిపల్లి

(9) 10.50 గంటలకు నారేవారిపల్లి

(10) 11.00 గంటలకు కాప్పల్లి

(11) 11.10 గంటలకు కాప్పల్లి

(12) 11.20 గంటలకు ఎలకపల్లి ఎలకపల్లి ఎస్. సి. కాలనీ

(13) 11.30 గంటలకు ఎలకపల్లి ఎలకపల్లి

(14) 11.40 గంటలకు కమ్మవారిపల్లి జిలకలవారిపల్లి

(15) 11.50 గంటలకు నారిగానిపల్లి ఎగువలంబంవారిపల్లి

(16) 12.00 గంటలకు నారిగానిపల్లి ఎగువలంబంవారిపల్లి

(17) 12.10 గంటలకు నారిగానిపల్లి ఎగువలంబంవారిపల్లి

(18) 12.20 గంటలకు చెంబకూరు (కొత్తపేట)

(19) 12.30 గంటలకు చెంబకూరు (కోటవీది)

(20) 12.40 గంటలకు చెంబకూరు (పాతూరు),

(21) 12.50 గంటలకు చెంబకూరు (మాలపల్లి)

(22) 1.10 గంటలకు చెంబకూరు (రాజులు వీది)

(23) 1.20 గంటలకు కాప్పల్లి అజ్జుంరెడ్డిపల్లి

(24) 1.30 గంటలకు రామసముద్రం మాలపాలెం

(25) 1.40 గంటలకు రామసముద్రం దిగువపేట

(26) 1.50 గంటలకు రామసముద్రం గాజులనగరం

(27)2.20 గంటలకు ఉలపాడు దిన్నెపల్లె

(28)2.30 గంటలకు ఉలపాడు దిన్నెపల్లె

(29)2.40 గంటలకు ఉలపాడు నరసాపురము

(30)2.50గంటలకు రాగుమాకులపల్లి ఆర్. కొత్తూరు

(31)3.00గంటలకు మినికి

(32) 3.10 గంటలకు ఊలపాడు గంపనపల్లి

(33) 3.20 గంటలకు చోక్కాండ్లపల్లి చొక్కాండ్లపల్లి ఎస్.సి.కాలని,

(34) 3.30 గంటలకు చోక్కాండ్లపల్లి చోక్కాండ్లపల్లి

(35) 3.40 గంటలకు చోక్కాండ్లపల్లి పూరాండ్లపల్లి

(36)3.50 గంటలకు మూగవాడి మూగవాడి

(37) 4.00 గంటలకు మూగవాడి గుండ్లపల్లి

(38) 4.10 గంటలకు కె.సి.పల్లి కూరపల్లి

(39) 4.20 గంటలకు కె.సి.పల్లి మిట్టంమ్ బడి

(40)4.30 గంటలకు మాలేనత్తం ఉప్పినెల్లి

(41) 4.40 గంటలకు మాలేనత్తం ఉప్పినెల్లిదిన్నె

(42)4.50 గంటలకు మాలేనత్త%శీ% సింగమ్ వారిపల్లి

(43) 5.00 గంటలకు అరికెల గౌనివారిపల్లి

(44) 5.10 గంటలకు అరికెల అరికెల

(45) 5.20 గంటలకు,మానే వారి పల్లి టి. గొల్లపల్లి

(46)5.30గంటలకు,మన్నేవారిపల్లి..టి. గొల్లపల్లి (47) 5.40 గంటలకు మన్నేవారిపల్లి,మన్నేవారిపల్లి పర్యటిస్తున్నట్లు ఎంపీడీవో భాను ప్రసాద్ తెలిపారు. కానీ ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల ప్రభుత్వాధికారులు మహిళలు ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



## "స్పందన వికలాంగుల పాఠశాల నిర్వాహకులు సంకాబత్తుల వెంకట్రావుపై విచారణ"

**అక్షర విజేత గన్నవరం :**
గన్నవరం మండలం దావాజీగూడెం హెల్పింగ్ హాండ్స్ వికలాంగుల పాఠశాల లో నడపబడుతున్న డి.ఇ.డి స్పెషల్ ఎడ్యుకేషన్ పైవచ్చిన పిర్యాదుపై నిర్వాకులు సంకాబత్తుల వెంకట్రావు (వెంకట్) (మండల విద్య కార్యాలయం లో గతంలో పనిచేసి తొలగించిన సి.ఆర్. పి )పై దావాజీగూడెం చెందిన లంకపల్లి ఎంకోజీ ఇచ్చిన పిర్యాదు ను అనుసరించి కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వుల మేరకు గుడివాడ ఉప విద్యాశాఖాధికారిని పద్మరాణి శనివారం ముగ్గురు సభ్యుల కమిటి తో సమగ్ర విచారణ చేస్తున్నారు. కాగా గత నెల 9 వ తేదీ ఒక పర్యాయం విచారణ జరిగిన విషయం విధితమే.

## "సి.పి. యం ఆధ్వర్యంలో గన్నవరం లో ధర్నా"

**అక్షర విజేత గన్నవరం :**
గన్నవరం విద్యుత్ సబ్స్టేషన్ దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రజల పైన మోయలేని విద్యుత్ ద్వారాలు వేసి మరలా 23 వేల కోట్ల రూపాయలు మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల పైన భారాలు వేయటానికి సిద్ధం చేస్తున్నదని ప్రజల పైన గత ప్రభుత్వం అధికారంలో ఉండగా విద్యుత్ భారాలు పెంచబోమని ఎన్నికల వాగ్దానం చేసి ఇప్పుడు మల్ల మీన వేషాలు లెక్కిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన ఎటువంటి బాధలు వేయటానికి వీలులేదని పిలుపునివ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఈరోజు సిపిఎం పార్టీ మండల నాయకులు బడుగు మర్యాద కళ్ళలో రాంబాబు బెజవాడ తాతబ్బాయి సురగాని సాంబశివరావు మిరప నాగేశ్వరావు అదేవిధంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లంపల్లి




ఆంజనేయులు తదితరులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## ఉత్సాహంగా ప్రారంభమయిన "చెస్" ఎంపికలు

**అక్షర విజేత గన్నవరం:**
విజయవాడ రూరల్ మండలం నున్న హైస్కూల్ లో శుక్రవారం ఉత్సాహంగా యస్. జి. యఫ్.అండర్ - 14,17 బాల, బాలికల ఉమ్మడి కృష్ణా జిల్లా "చెస్" ఎంపిక పోటీలు ప్రారంభనాయి. యన్.టి.ఆర్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి యం.శ్రీనివాసరావు పోటీలను ప్రారంభించారు. వ్యాయామ విద్య సహాయకులు శ్రీనివాసరావు, సుధాకర్, ధనియాల నాగరాజు, ఫ్లూట్ రాజు,గీత తదితరులు హాజరైనారు.



## డాక్టర్ కోడి శ్రీనివాసులు కు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం - 2024.

**అక్షర విజేత / చండూరు :**
గాంధీజీ ఫౌండేషన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ప్రతి ఏటా అందించే మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 కు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఈ నెల 22వ తేదీ మంగళవారం రోజున హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగే అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు కు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, దయానందులు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రిటైర్డ్ జడ్జ్ చంద్రకుమార్, గోపిశెట్టి నిరంజన్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రాజ నారాయణ్ లు పాల్గొంటారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తాను గాంధీజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తనను ఈ అవార్డుకు ఎంపిక





చేశారని తెలిపారు. కాగా డాక్టర్ కోడి శ్రీనివాసులు కు మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు - 2024 రావడం పట్ల పట్టణ ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనను అభినందించారు.

## మహేశ్వరం మండల కేంద్రంలో కోట మైసమ్మ ఆలయంలో మహా హారతి

**అక్షర విజేత మహేశ్వరం**
సికింద్రాబాద్ ముంజయి మార్కెట్ ముత్యాలమ్మ ఆలయం పై దాడిని నిరసిస్తూ మహేశ్వరం హెడ్ క్వార్టర్ లో ముష్కర ఉగ్రవాది యొక్క దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహేశ్వరం హిందూ సంఘాలు ఒకటే





డిమాండ్ చేస్తున్నాయి హిందూ దేవాలయాలపై దాడి చేసినటువంటి వారిని వెంటనే ఉరి తీయాలి లేదా ఎన్కౌంటర్ చేయాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా అందెల శ్రీరాములు, పిలుపు మేరకు కోట మైసమ్మ, ఆలయం వద్ద మహా హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, శ్రావణ్,రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నిందితులకు కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ వెంకటరమణ



**అక్షర విజేత డి హిరేహాల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహాల్ మండలం పరిధిలోని కళ్య%శీ% గ్రామములో ఈ మధ్య రెండు వర్గాలు గొడవలు పడి కేసులు నమోదయ్యాయి. వారిని జిల్లా ఎస్పీ జగదీష్ ఉత్తర్వులు మేరకు భవిష్యత్తులో గొడవలు పడకుండా వుండటానికి సత్ప్రవర్తతో వుండాలని మొత్తం 25 మందిని స్టేషన్ కి పిలిపించి సీఐ వెంకటరమణ కౌన్సెలింగ్ నిర్వహించి ఎమ్మార్వో అనిల్ కుమార్ దగ్గర హాజరు పరచి బైండోవర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండుగ తో పల్లెలకు ప్రగతి



**అక్షర విజేత డి హిరేహాల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి హిరేహాల్ మండల పరిధిలోని మడినేహల్లి గ్రామపంచాయతీ నందు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రోడ్డు పనులకు అధికారులు భూమి పూజ చేశారు. 15 లక్ష రూపాయలు. ప్రభుత్వం మంజూరు చేసిందని. అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏఈ ధనుంజయ పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ నాగరాజు సచివాలయం సిబ్బంది. ఉపాధి హామీ సిబ్బంది టిడిపి లీడర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ కొల్లారమ్మ అమ్మవారి దేవస్థానం నిర్మాణం కొరకు
## విరాళం అందజేసిన వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి



**అక్షర విజేత డి హిరేహాల్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా డి.హిరేహాల్ మండల వైసిపి కన్వీనర్ శ్రీ ఎం. వన్నురస్వామి గుమ్మగట్ట మండలం పరిధిలోని బేలోడు గ్రామమునందు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కొల్లారమ్మ అమ్మ వారి దేవస్థానం నిర్మాణం కొరకు తన వంతు విరాళంగా 11,100/- రూపాయిలు గ్రామ పెద్దలకు అందజేశారు. మండల పరిధిలోని విగ్రహాలకు దేవాలయాల కొరకు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం ప్రజా సేవలో భాగస్వామ్య అవుతూ ప్రజల నుండి మన్నపాలు అందుకుంటున్న మండల వైసిపి కన్వీనర్ ఎం.వన్నురస్వామి ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అమ్మవారి కృప కటాక్షాలు ఆశీర్వాదంతో మీరు మీ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, బెలోడు రామాంజినేయులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## "శివ...... శివా శివాలయం పక్కనే మద్యం షాప్ ఏర్పాటు"

**అక్షర విజేత గన్నవరం :**
గన్నవరం పట్టణం శివారు వెంకట నరసింహపురం కాలనీకి వెళ్లే రహదారి వెంబడి వైన్ షాప్ వెలసింది.లి వైన్ షాప్ యజమానులు నిబంధనలను పాటించలేదు. నిమ్మకు నీరెట్టినట్లు ఎక్సజ్ అధికారులువ్యవహారిస్తున్నారు అంతకుముందు లోపల ఉన్న వైన్ షాప్ ని ప్రస్తుతం రోడ్డుపైకి మార్పుచేశారు. అప్పుడే రోడ్లపై మందుబాబుల వీరంగం వేస్తున్నారు. చీకటి పెడితే అటువైపు వెళ్లడానికి మహిళల ఆందోళనచెందుతున్నారు స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

